



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 99 | గురువారం 10-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## బ్రిటిష్ వారి కంటే బీజేపీ నేతలు

# ప్రమాదకారులు

**వారిని తరిమికొట్టినట్లుగా దేశంలో బీజేపీని ఓడిద్దాం**

**తెలంగాణలో ఆ పార్టీని అడుగు పెట్టనివ్వం**

**గాడ్సే ఆలోచనల వ్యాప్తికి ప్రయత్నిస్తున్న మోదీ**

**ఆయనపై వ్యతిరేకంగా రాహుల్ ఆధ్వర్యంలో పోరాడదాం**

**పటేల్‌తో తెలంగాణకు స్వాతంత్ర్యం.. సోనియాతో రాష్ట్రం**

**తెలంగాణలో కులగణన చేసి చూపించాం**

**25 లక్షల మందికి 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం**

**ఏఐసీసీ విస్తృత సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్**

**14న 423 మందికి నియామక పత్రాలు అందించనున్న సీఎం.. నీటిపారుదల శాఖలో భర్తీ**



**హైదరాబాద్/న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** బీజేపీ నేతలు.. బ్రిటిష్ వారికంటే ప్రమాదకారులని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆనాడు అందరూ ఒక్కటై బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమికొట్టినట్లుగానే.. ఇప్పుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో అందరం ఒక్కటై దేశవ్యాప్తంగా బీజేపీని ఓడగొడదామని పిలుపునిచ్చారు. మోదీ పరివారంపై పోరాటానికి అందరమూ సిద్ధంగా ఉందామన్నారు. బీజేపీని ఓడించే బాధ్యతను దేశ వ్యాప్తంగా ఉన్న గాంధేయవాదులు, కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. తాము తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అడుగు పెట్టనివ్వబోమని ప్రకటించారు. బుధవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ విస్తృత సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మించిన ఈ గుజరాత్ గడ్డపై నుంచి చెబుతున్నా. తెలంగాణ గడ్డపై బీజేపీని అడుగు పెట్టనివ్వం. వారిని అడ్డుకుంటాం. అందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకెళ్లాలి. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా.. తెలంగాణకు రాలేదు. జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాకు నిజాం పాలన నుంచి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించారన్నారు. గుజరాత్ ప్రజలకు పటేల్‌తో వారసత్వ బంధం ఉండొచ్చు. కానీ, తెలంగాణ ప్రజలకు ఆయనతో హృదయ బంధం ఉంది. తెలంగాణ ప్రజలకు పటేల్ స్వాతంత్ర్యం ప్రసాదిస్తే.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్నే ఇచ్చారు" అని రేవంత్ అన్నారు. సోనియాగాంధీని 'తెలంగాణ మాత' అని సంబోధించారు.

**గాడ్సే ఆలోచనల వ్యాప్తికి మోదీ ప్రయత్నం...**

దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ 30 ఏళ్లపాటు అనేక పోరాటాలు నిర్వహించినా.. వారు ఏనాడూ ఆయనపై లాఠీ ప్రయోగం చేయలేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆరు నెలలు తిరగకుండానే గాడ్సే, అతని వారసులు గాంధీజీపై తూటాను ప్రయోగించి హత్య చేశారన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో విభజన రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో గాంధీ ఆలోచనా విధానానికి అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంటే.. మోదీ మాత్రం గాడ్సే ఆలోచనా విధానాన్ని దేశంలో వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలు, మణిపూర్ అల్లర్లు మోదీ గ్యారెంటీలు అని, నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు 15 నెలలపాటు ఆందోళనలు చేసినా.. మోదీ కనికరించలేదని విమర్శించారు. మణిపూర్‌లో మంటలు రాజేసి.. దేశ మూలవాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చి 11 ఏళ్లు గడిచిందని, ఆ లెక్కన ఈ పాటికే 20 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించి ఉండాలని అన్నారు. కానీ, మోదీ, అమిత్‌షాలకు ఉద్యోగాలు వచ్చాయే తప్ప.. యువతకు 2 కోట్ల ఉద్యోగాలు మాత్రం రాలేదన్నారు.

## కోర్టులో మోహన్‌బాబుకు

# చుక్కెదురు

**ఆయనకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు కొట్టివేత?**

**తప్పిదానికి పాల్పడిన కోర్టు క్లర్క్‌కు మెమో జారీ**

**జల్‌పల్లి నివాసం వద్ద మంచు మనోజ్ ధర్నా**

**కోర్టు చెప్పినా తనని ఇంట్లోకి రానివ్వడం లేదని ఆవేదన**



**హైదరాబాద్ సిటీ, పహాడిషరీఫ్, ఏప్రిల్ 9:** ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు కుటుంబంలో రేగిన వివాదం చల్లారడం లేదు. జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ బుధవారం ధర్నాకు దిగారు. మనోజ్ ఈ సందర్భంగా తన తండ్రి మోహన్‌బాబు, సోదరుడు విష్ణుపై తీవ్ర ఆరోపణలు చేశారు. తనని ఇంట్లోకి రానివ్వకూడదని మోహన్‌బాబు కోర్టును తప్పుదారి పట్టించి స్టే తెచ్చుకున్నారని విలేకరులతో అన్నారు. తాను ఇంట్లోకి వెళ్లేందుకు అనుమతినిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎల్‌బీనగర్ కోర్టులో చూపుగా.. ఎల్‌బీనగర్ న్యాయస్థానం ఆ స్టేను కొట్టేసిందని తెలిపారు. జల్‌పల్లిలోని ఇంటి విషయంలో చిన్న కొడుకు మనోజ్‌తో వివాదం నేపథ్యంలో మోహన్‌బాబు ఎల్‌బీనగర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మనోజ్ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, అతను తన ఇంట్లోకి ప్రవేశించకుండా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం మోహన్‌బాబుకు అనుకూలంగా గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఇంట్లోకి ప్రవేశించేందుకు హైకోర్టు మనోజ్‌కు అనుమతి ఇచ్చిందనే విషయాన్ని దాచడంతోపాటు, తప్పుడు ఆధారాలు సమర్పించి మోహన్‌బాబు న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారని మనోజ్ తరఫున న్యాయవాదులు ఎల్‌బీనగర్ కోర్టులో వాదనలు వినిపించారు. వాటిని పరిశీలించిన ఎల్‌బీనగర్ న్యాయస్థానం మోహన్‌బాబుకు అనుకూలంగా ఇచ్చిన ఆదేశాలను మంగళవారం కొట్టేసినట్టు తెలిసింది. అంతేకాక ఈ తప్పిదం జరగడానికి కారణమైన కోర్టు క్లర్క్‌కు మెమో కూడా జారీ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంచు మనోజ్ జల్‌పల్లి నివాసంలోకి వెళ్లేందుకు బుధవారం ప్రయత్నించగా మోహన్‌బాబు సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో మనోజ్ ఇంటి గేటు వద్ద గంటన్నరకు పైగా బైఠాయించి నిరసనకు దిగారు. మనోజ్ భార్య భూమా మౌనిక కూడా అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మనోజ్ విలేకరులతో మాట్లాడుతూ ఇంట్లో ఉండేందుకు హైకోర్టు తనకు అనుమతి ఇచ్చిందని, కానీ తన తండ్రి ఎల్‌బీనగర్ కోర్టును తప్పుదారి పట్టించి స్టే తెచ్చుకున్నారని ఆరోపించారు. తాను దాన్ని కోర్టులో నిరూపించడంతో స్టేను తొలగించిందన్నారు. అయినా తనని ఇంట్లోకి రానివ్వడం లేదని వాపోయారు. తన వస్తువులను ధ్వంసం చేయడంతోపాటు వాహనాలను దొంగతనం చేశారని ఆరోపించారు. పోలీసు కమిషన్ బైండోవర్‌ను తన సోదరుడు విష్ణు చాలాసార్లు అతిక్రమించాడని తెలిపారు.

# బీజేపీది నకిలీ జాతీయవాదం

**కాంగ్రెస్ జాతీయవాదం ప్రజలను ఏకం చేస్తే.. బీజేపీ సమాజాన్ని విభజిస్తోంది**

**సమాఖ్య వ్యవస్థను దెబ్బతీసే ప్రతి ప్రయత్నాన్ని అడ్డుకుంటాం**

**అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ తీర్మానం**




**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:**
జాతీయవాదం అంటే కాంగ్రెస్ దృష్టిలో ప్రజలను ఏకం చేసేదని.. బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ల నకిలీ జాతీయవాదం పక్షపాతంతో ప్రజలను విభజించేదని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. అవి స్వార్థపూరిత అధికారం కోసం కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించింది. రాజ్యాంగాన్ని రక్షించేది తామేనని, దేశ సమాఖ్య వ్యవస్థను దెబ్బతీసే ప్రతి ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు పోరాటం చేస్తామని తెలిపింది. ఈ మేరకు బుధవారం అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో 'న్యాయపథం' పేరిట కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసింది. "దేశంలో మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయి. ముస్లింలు, క్రిస్టియన్లలో చాలా మంది భయంతో బతుకుతున్నారు. ఇది దారుణమేకాదు రాజ్యాంగ వ్యతిరేకం కూడా. వక్ఫ్ బోర్డుల చట్టానికి సవరణలు, చర్చిల భూములను లక్ష్యంగా చేసుకోవడం, మతపరమైన ప్రాంతాల వద్ద ఉద్దేశపూర్వక ప్రదర్శనలు వంటివి వ్యూహాత్మకంగా సాగుతున్నాయి. మతం, భాష, ప్రాంతం ఆధారంగా విభజన జరుగుతోంది. కానీ భారతీయ సాంప్రదాయమైన లౌకికత్వానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది. మా మార్గం సుస్పష్టం.. 'విద్వేషాన్ని వీడాలి.. దేశాన్ని ఐక్యం చేయాలి" అని తీర్మానంలో పేర్కొంది.

**అందరికీ న్యాయమే జాతీయ వాదం..**

"అణచివేతకు గురైనవారి హక్కులను కాపాడటమే కాంగ్రెస్ సిద్ధాంతం. దురదృష్టవశాత్తూ నాడు దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు ఇప్పుడు జాతీయవాదం గురించి మాట్లాడుతున్నారు. భారత్ లౌకిక దేశంగా ఉంటుందని సర్దార్ పటేల్ ఆనాడే స్పష్టం చేశారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ ప్రత్యేకత. ప్రాంతం, కులం, మతం, భాష ఆధారంగా వివక్ష ఉండకూడదనేదే కాంగ్రెస్ సిద్ధాంతం. దానికి కట్టుబడి ఉంటాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్ ప్లాన్ కోసం కేంద్రంలో చట్టం చేస్తాం. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం" అని కాంగ్రెస్ తెలిపింది. బీజేపీ ప్రభుత్వంలోని నేతలు వ్యక్తిగత ప్రతిష్ట, స్వప్రయోజనాల కోసం భారత విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టారని, బలహీనమైన నాయకత్వంతో దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని కాంగ్రెస్ ఆరోపించింది.

## కేసీఆర్ తెలంగాణను నిలబెడితే..

# రేవంత్ పడగొట్టిండు



**పటాన్‌చెరు రూరల్, ఏప్రిల్ 9:** "కేసీఆర్‌ది సాగు భాష అయితే, రేవంత్‌రెడ్డిది చావు భాష. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే, రేవంత్‌రెడ్డి పడగొట్టిండు" అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వైపు చూస్తున్నారని, కాంగ్రెస్ ఏడాది పాలనలోనే పాలేవో.. నీళ్లేవో ప్రజలకు అర్థమైపోయిందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా బీరంగూడ నుంచి రుద్రారం వినాయకుడి ఆలయం వరకు బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శరెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరయ్యారు. వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో హరీశ్ మాట్లాడుతూ.. హెచ్‌సీయూ అడవులను నరికి, మూగజీవాల ఉసురు పోసుకుంటున్న రేవంత్‌రెడ్డి.. విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టినందుకు వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "అధికారంలోకి రాగానే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు ఇప్పిస్తామని చెప్పిన రేవంత్.. ఇప్పుడేమో ఫార్మా సిటీ కోసం 16 వేల ఎకరాలను సేకరిస్తామంటున్నారు" అని ఎద్దేవా చేశారు.

# ఫాంహౌస్‌లో ముజ్రా పార్టీ.. పోలీసుల దాడి

**- 20 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు - 62 గ్రాముల గంజాయి, మద్యం స్వాధీనం**



**మొయినాబాద్, ఏప్రిల్ 9:** అర్ధరాత్రి ముజ్రా పార్టీ నిర్వహిస్తున్న ఓ ఫాంహౌస్‌పై పోలీసులు దాడి చేశారు. పార్టీ నిర్వాహకులతో పాటు మొత్తం 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధి ఎత్‌బార్‌పల్లి రెవెన్యూలోని హోలీడే ఫాంహౌస్‌లో బోరబండకు చెందిన అబ్దుల్ లుక్‌మాన్ తన పుట్టిన రోజు సందర్భంగా పార్టీ ఏర్పాటు చేశాడు. ఈ పార్టీలో మద్యం, గంజాయితో పాటు అమ్మాయిలతో అర్ధనగ్న నృత్యాలు చేసే కార్యక్రమం పెట్టాడు. పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసుల బృందం స్థానిక పోలీసులతో కలిసి దాడి చేశారు. ఏడుగురు యువతులు, 13 మంది యువకులను అదుపులోకి తీసున్నారు. 62 గ్రాముల గంజాయి, మద్యం సీసాలు, సెల్‌ఫోన్లు, కార్లు స్వాధీనం చేసుకున్నారు. పార్టీ జరిగిన ప్రాంతంలో కండోమ్ ప్యాకెట్లు సైతం దొరికినట్లు సమాచారం. కాగా, పట్టుబడిన వారిలో నగరానికి చెందిన 13 మంది యువకులు, ఏడుగురు యువతులు ఉన్నారు. నిందితులైన బాబు, రీనా ఇద్దరూ కలిసి పార్టీకి అమ్మాయిలను తీసుకొచ్చినట్లు తెలిసింది. వారితో పాటు ఫాంహౌస్ ఓనర్ హైదరాబాద్‌కు చెందిన అసన్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు.

# తప్పు చేసిందే బీఆర్ఎస్ నేతలు!

**విద్యార్థుల మీద ప్రేమ ఉంటే 2012లో కలెక్టర్ ఇచ్చిన నివేదికను అమలు చేయలేదేం?: రఘునందన్‌రావు**

**హెచ్‌సీయూ భూములపై కొండా ఇంట్లో బీజేపీ ఎంపీల భేటీ**

**హైదరాబాద్, ఏప్రిల్ 9:** హెచ్‌సీయూ భూముల విషయంలో తప్పు చేసిందే బీఆర్ఎస్ వాళ్లని, ఇప్పుడు సుద్దపూసల్లా మాట్లాడుతున్నారని మెదక్ ఎంపీ రఘునందరావు ఆరోపించారు. వర్సిటీ భూముల వ్యవహారంపై బీజేపీ ఎంపీలు బుధవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఇంట్లో సమావేశమై చర్చించారు.

అనంతరం మీడియాతో మాట్లాడారు. 1974లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ అవసరాల కోసం 2324 ఎకరాల భూమిని కేటాయించిందని రఘునందన్‌రావు చెప్పారు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు లీజుకిచ్చిన అనంతరం మిగిలిన 2185 ఎకరాలను యూనివర్సిటీకి బదలాయించ(అలినేషన్) లేదంటూ 2012లో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భూపరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కు లేఖ రాశారన్నారు. అప్పుడే భూమిని వర్సిటీకి అలినేషన్ చేసి ఉంటే ప్రస్తుత వివాదమే ఉండేది కాదని చెప్పారు. ఈ భూముల నుంచే 400 ఎకరాలు ఐఎంజీ సంస్థకు కేటాయించారని.. ఆ తర్వాత ఒప్పందం రద్దు చేయడంతో ఆ సంస్థ కోర్టుకు వెళ్లిందని గుర్తుచేశారు. ప్రస్తుత ఇందిరమ్మ పాలనలో మిగిలి ఉన్న భూములకు ప్రహరీ కట్టి, వర్సిటీకి అప్పగించాలని కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేశారు. 2012లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఇచ్చిన నివేదిక సీసీఎల్ఏలో పెండింగ్‌లో ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక అప్పటి బీఆర్ఎస్ పాలకులు ఆ నివేదిక ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు ప్రశ్నించారు. నాటి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా 2185 ఎకరాలను హెచ్‌సీయూకు అలినేషన్ చేయాలని లేఖ రాసినా పట్టించుకోలేదన్నారు. ఐఎంజీ భూములు 400 ఎకరాలు మినహాయించి, మిగిలిన 1785 ఎకరాలకైనా ఎందుకు ప్రహరీ నిర్మించలేదని, కేటీఆర్ ఆ పని ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. వర్సిటీ భూములను టీఎన్‌జీవోలకు ఇచ్చింది మీరు కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం వర్సిటీలో రోడ్డు వేసింది ఎవరని నిలదీశారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు మిగిలి ఉన్న భూములకైనా ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16 వరకు సుప్రీం కోర్టు స్టేటస్‌కో ఇస్తే.. ఇంతలోనే ఆ భూములు తమవేనంటూ టీజీఐఐసీ బోర్డు పెట్టడం కోర్టు ధిక్కరణ కాదా? అన్నారు. అందరి చరిత్ర తీసుకుని గన్‌పార్క్‌కు వస్తే చర్చించేందుకు బీజేపీ సిద్ధమేనని రఘునందన్‌రావు చెప్పారు.

# వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 9**
హనుమకొండ వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ తరపున జిల్లాలో 21వ తేదీన వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యులు, ఎంఎల్ హెచ్పీలతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైద్యాధికారులు పని చేస్తున్న చోట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టి తగిన చికిత్సకు సంబంధించిన విషయాలను కూడా వారికి అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందితో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అయినటువంటి అంగన్వాడీ, సెర్ప్ ఐకేపీ వారితో కూడా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందించే విధంగా చేయడంతోపాటు షెడ్ నెట్ ద్వారా నీడ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లి 11:30 లోపు ఇంటికి వస్తే బాగుంటుందని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తల పైన తెల్లటి రుమాలు, లేకపోతే క్యాప్ లాంటివి ధరించాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. తాగునీరు అధికంగా తీసుకోవాలని కోరారు. వడదెబ్బ తగలకుండా ఆరోగ్యం పట్ల ఇటువంటి జాగ్రత్తలు పాటించాల్సిందిగా ప్రజలకి సూచించారు. ప్రతి ప్రాథమిక కేంద్రాల్లో ఇంతకు ముందు నుండి కూడా కూలర్స్ పనిచేసేలా చూస్తున్నామని, వడదెబ్బ గురైన వారు చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి వైద్య చికిత్స అందిచడంతో పాటు టెంపరేచర్ తగ్గేటట్లు కూలర్ ను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణించినట్లయితే తహసీల్దార్, ఎస్సై, డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ విచారించి నివేదిక ఇస్తారని అన్నారు. ఇచ్చిన నివేదిక ను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. వడదెబ్బ కు గురైన వారికి తలనొప్పి, తీవ్రమైన జ్వరం, నాలుక ఎండిపోవటం, దాహం వేయడం, మగతా లేదా నిద్ర లాంటి స్థితి, వాంతులు, పూర్తి అపస్మారక స్థితిలో ఉండడంలాంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే చల్లని ప్రాంతానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన క్లాత్ లతో తూడవాలని సూచించారు. సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో 3లక్షలకు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వడదెబ్బ బారీన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భం గా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిన్నస్తుట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముఖ్యమైన 42 చోట్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో పనిచేసే కార్మికులకు వేసవి దృష్ట్యా పనివేళల్లో మార్పు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎక్కువగా ఎండలో కార్మికులు పనిచేయకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ జి. వి. భానుప్రసాద్, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాంజీ గోండ్ చరిత్రను వెలుగులోకి తేవాలి

**- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్**
**- ఘనంగా రాంజీ గోండ్ 165 వ వర్ధంతి**
**- తెల్ల దొరల తిత్తి తీసిన ధీరుడు రాంజీ గోండు -ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు**
**-రాంజీగోండ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి - మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ**
**-రాంజీగోండ్ చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది - పూనెం సందీప్ తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు**



**(తొలిసమయం )ఏప్రిల్ 09 మహబూబాబాద్**
జిల్లా కొత్తగూడ మండల ప్రతినిధి ఏజాజ్ అలీ రాంజీ గోండ్ చరిత్రను వెలుగులోకి తేవాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు.బుధువారం కొత్తగూడ మండల కేంద్రంలోని ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" మండల అధ్యక్షుడు పూనేం సందీప్ ఆధ్వర్యంలో రాంజీ గోండ్ 165 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్ట%శీ% ఉపేందర్, కొత్తగూడ మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ పాల్గొని ముందుగా రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ...దేశ ప్రథమ స్వతంత్ర పోరాటం తర్వాత బ్రిటిష్ నిజాం నిరంకుషత్వాలకు ఎదురెల్లి ప్రాణాలను అర్పించిన ఘనత తొలి విర యోధుడుగా రాంజీ గోండ్ కె దక్కింది.భారతదేశంలో ఇంతటి వి రోచిత పోరాట చరిత్రను పాలకులు నిర్లక్ష్యం చేశారు చేస్తున్నారు. ఇప్పుడు తెలంగాణ పోరాట మూలాలను వెతుక్కుంటూ తనదైన చరిత్రను పున నిర్మించుకుంటున్న తరుణంలో రాంజీ గోండ్ చరిత్రను వెలుగులోకి తీసుకోరావాలని అన్నారు.

**తెల్ల దొరల తిత్తి తీసిన ధీరుడు రాంజీ గోండు**
**- ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు**
పట్టుదలే పరకాయ ప్రవేశం చేసిందేమో అన్నట్టు ఉంటుంది ఆ వీరున్ని చూస్తే. అతని పిడికిలి నుండే పోరాటం పురుడు పోసుకుందేమో అనిపిస్తుంది. ఆత్మాభిమానాన్ని దెబ్బ కొట్టిన ఆంగ్లేయునికి ఎదురుగా వెళ్లి వారి ఎదను చీల్చి.. దేశంలో స్వతంత్ర ఉద్యమం ఊపిరి పుట్టకముందే తెలంగాణలో తెల్ల దొరల తిత్తి తీసిన ధీరుడు రాంజీ గోండు అని ఆత్మ అభిమానమే ఆస్తిగా భావించి, బతికున్న తన జాతిపై ఆటవికులు అనే అవహేళన చేసి ఆస్తిత్వాన్ని కొల్లగొట్టిన ఆంగ్లేయులపై పోరాట పంజా విసిరిన గిరిజన వీరుడు రాంజీ గోండు అని ఆదివాసుల అభ్యున్నతికి రాంజీ గోండు చేసిన సేవలు ఎప్పుడు మర్చిపోలేనివి రాంజీ గోండు ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**రాంజీగోండ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి**
**- మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ**
రాంజీగోండ్ చరిత్ర చాలా గొప్పది. బ్రిటీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన ఘన చరిత్ర ఆయన సొంతం. అయితే చాలా మందికి ఆయన చరిత్ర తెలియదనే చెప్పాలి. చరిత్రను చూస్తే 1857లో మంగళ్పాండే బ్రిటీష్ అధికారులను చంపేసి సిపాయిల తిరుగుబాటుకు ఊతమిచ్చాడు. కానీ అంతకుముందే బ్రిటీష్ను గడగడలాడించి, స్వేచ్ఛాజీవనం కోసం పోరాడిన వీరుడు రాంజీగోండ్. ఈయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. అప్పుడే ఆ వీరుడి గురించి నేటి యువతకు తెలుస్తుంది. ఆయన జీవితం ఆదర్శంగా ఉంటుందన్నారు.

**రాంజీగోండ్ చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది**
**- పూనెం సందీప్ తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు**
భారతదేశానికి స్వాతం త్ర్యం కోసం ఉద్యమాలు చేసిన వీరులు చాలామందే ఉన్నారు. ఇందులో ప్రముఖంగా చెప్పుకునే పేరు రాంజీగోండ్. బ్రిటీష్ వారిని గడగడలాడించిన వీరుల్లో మొదటగా నిలిచేది ఈయనే. ఆదివాసీల హక్కుల కోసం బ్రిటీష్ వారికి ముచ్చెమటలు పట్టించారు. దీంతో ఆయనను దొంగదెబ్బ తీసి నిర్మల్ రాజుల కోటలోని ఓ చెట్టుకు వేయి మందితో కలిసి ఉరితీశారు. ఈ సంఘటన జలియన్వాలాబాగ్ కంటే తీవ్రమైనదిగా చరిత్రలో నిలిచిపోయింది. ఇలాంటి మహానాయకుడి చరిత్ర రానురానూ కనుమరుగువుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ రాంజీగోండ్ సాగించిన పోరాటం ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల సారయ్య, భాస్కర్, శ్రీను బాబు, నగేష్, సుదర్శన్, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు వాసం వీర స్వామి, వట్టం సాయిలు, జెజ్జరీ శివ క్రిష్ణ, పూనేం రామచందర్, పెనక ప్రభాకర్, ఇరుప సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 9**
దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం ప్రభుత్వ వి డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ సూచన మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. కొమ్మినేని సతీష్.కొమ్మినేని రవీందర్.పొన్నెటీ బాలాజీ. నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు. మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న. నవీన్ రెడ్డి.



%వాని%.జానీపాష వెంకటనారాయణ గౌడ్. మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి. దుండీ వెంకటేశ్వర్లు. %రాజ% మహేన్. వెలిశాల శంకర్. గ్రామ పార్టీల అధ్యక్షులు.గుండాల అయిలయ్య. ఆంజి. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. ఏరుకొండ యాకన్న. మహేందర్ రెడ్డి. పడిదాం లింగమూర్తి. దైద వెంకన్నలి కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుమూర్తి. రమేష్.స్వర్గం సతీష్. షరీఫ్.పోలేపంగు ఇద్దులు. మర్రి శీను.వెంకట్ నారాయణ. సంపేట అశోక్. రేసు మల్లయ్య. శ్రీధర్. వెంకన్న.యాకన్న.గణేష్. రవి మహేష్.గుండాల రమేష్.మిడతపల్లి ఉప్పలయ్య. గనగాని రమేష్. నరుకుటి మనోజ్.నవీన్. అజయ్ సంపత్. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమ్మ తల్లి గుడి మొదటి వార్షికోత్సవానికి**


## హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 9**
స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి మొదటి వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**




**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 9**
దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ పంపిణీ చేశాడు. దాట్ల గ్రామంలో కొండ వెంకన్న మల్లయ్య=33500 రమణ, గురువయ్య= 19000లిరూపాయల చెక్కులను పంపిణీ చేసినఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము. జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. కొమ్మినేని సతీష్.కొమ్మినేని రవీందర్.పొన్నెటీ బాలాజీ. నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు. మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న. నవీన్ రెడ్డి. %వాని%.జానీపాష వెంకటనారాయణ గౌడ్. మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి. దుండీ వెంకటేశ్వర్లు. %రాజ% మహేన్. వెలిశాల శంకర్. గ్రామ పార్టీల అధ్యక్షులు.గుండాల అయిలయ్య. ఆంజి. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. ఏరుకొండ యాకన్న. మహేందర్ రెడ్డి. పడిదాం లింగమూర్తి. దైద వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుమూర్తి. రమేష్.స్వర్గం సతీష్. షరీఫ్.పోలేపంగు ఇద్దులు. మర్రి శీను.వెంకట్ నారాయణ. సంపేట అశోక్. రేసు మల్లయ్య. శ్రీధర్. వెంకన్న. యాకన్న.గణేష్. రవి మహేష్.గుండాల రమేష్.మిడతపల్లి ఉప్పలయ్య. గనగాని రమేష్. నరుకుటి మనోజ్.నవీన్. అజయ్ సంపత్. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సంఘాల ద్వారా ధాన్యం**

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్**



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 9**
దంతాలపల్లి మండలం తూర్పు తండా గ్రామంలో మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కోసం అందుబాటులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో డిపిఎం ఫైనాన్స్ శ్రీనివాస్ తాసిల్దార్ అగ్రికల్చర్ ఏవో గ్రామ సంఘం ఓబీ వాళ్లు కమ్యూనిటీ కోఆర్డినేటర్ మండల సమాఖ్య అధ్యక్షురాలు వివోఏ మండల సమైక్య సిబ్బంది పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ‘కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమి” ని రికవరీ చెయ్యాలి..

**కంకర బోర్డు పాఠశాల ఎదుట స్థలాన్ని పరిశీలించి నిరసన తెలిపిన డివైఎఫ్ఐ, ఎల్ ఎస్ ఓ సంఘాలు**

**డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్**

**ఏల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయకులు**



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 9**

జిల్లా కేంద్రంలో నడిబొడ్డున కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలని బుధవారం జిల్లా కేంద్రంలో డివైఎఫ్ఐ ఏల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల స్థలాన్ని పరిశీలించి పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డివిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ లు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న కంకర బోర్డు పాఠశాల స్థలం 4 ఎకరాల 3 గుంటల స్థలం ఉంటే నేడు కేవలం 2 ఎకరాలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన ప్రభుత్వాధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు గతంలో అనేకసార్లు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు ఆందోళనలు చేసామన్నారు ఫలితం లేకుండా పోయిందని అన్నారు రోజురోజుకీ పాఠశాల భూమి మాయమైపోతుందని దీనిని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు ప్రహరీ లేక పరీక్ష కేంద్రాన్ని తొలగించారు అని, దీని ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల చుట్టూ వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో, రహదారులు బంద్ చేసామన్నారు బోర్డులు పెట్టమని అన్నారు, రాకపోకలు చేస్తుండటంతో విద్యార్థులు సౌండ్ పొల్యూషన్ తో పిల్లల చదువులకు, బోధన చేసే టీచర్స్ కు అసౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. తక్షణమే ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు స్పందించి కబ్జాకు గురైన భూమిని కాపాడాలని, పాఠశాల చుట్టు ప్రహరీ గోడ ఏర్పాట్లు చేయాలని లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం, డివైఎఫ్ఐ - ఎల్ ఎస్ ఓ , ఇతర విద్యార్థి సంఘాలను కలుపుకొని, విద్యార్థులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ - ఏల్ ఎస్ఓ జిల్లా నేతలు ప్రవీణ్, జవహర్ లాల్,రమేష్, నరేష్,చంటి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం పర్సనల్ లా బోర్డు మార్గదర్శకత్వంలో

# పోరాటం కొనసాగించాలని నిర్ణయం



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 9**

వరంగల్ జిల్లా మిల్లత్ రాబుతా కమిటీ ఆధ్వర్యంలో పండితులు, మేధావుల సంప్రదింపుల సమావేశం జరిగింది. హజ్రత్ ఖుస్రో పాషా, పండితులు మరియు మేధావుల ప్రసంగం.వరంగల్ జిల్లా మిల్లత్ రాబుతా కమిటీ అధ్యక్షుడు, ఖుస్రో పాష అల్మరూఫ్ హజ్రత్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బయాబానీ అల్-రిఫాయ్, సజ్జాదా నషీన్ బర్గా అఫ్జలియా ఖాజీపేట్ మరియు తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తులు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆస్తి అని, వీటిని ఎవరికీ అమ్మడానికి లేదా అప్పగించడానికి వీలు లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ రక్షణ చట్టాన్ని బలహీనపరిచి, వక్ఫ్ సవరణ బిల్లు 2025ను పార్లమెంటు, రాజ్యసభలో ఆమోదించడం ద్వారా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడానికి నీచమైన ప్రయత్నం చేసింది. దేశవ్యాప్తంగా ముస్లింలు దీనికి వ్యతిరేకంగా నిరసన గళాలు వినిపించారు మరియు ఈ చట్టాన్ని తిరస్కరించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా మిల్లత్ రాబుతా కమిటీ ఆధ్వర్యంలో హజ్రత్ ఖుస్రో పాషా అధ్యక్షతన వరంగల్ ఖాజీపేట్ లోని ఖుస్రో పాషా నివాసంలో పండితులు మరియు మేధావుల సంప్రదింపుల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న వారందరూ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అన్ని సంస్థలతో కలిసి ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల కలిగే నష్టాల గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా, వక్ఫ్ రక్షణ కోసం సాధారణ ముస్లింలలో అవగాహన కల్పిస్తామని హజ్రత్ ఖుస్రో పాషా అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలను చాలా బాధపెట్టిందని ఆయన అన్నారు. ముస్లింలలో కోపం మరియు ఆగ్రహం వెల్లు చేస్తున్నాయి. ఈ విషయంలో మనం బాధపడేలా ఎటువంటి చర్య తీసుకోవద్దని ఆయన యువతకు విజ్ఞప్తి చేశారు. యువత సహనం, సహనం ప్రదర్శించాలని ఆయన కోరారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు తయారు చేసే కార్యాచరణ ప్రణాళికను దృష్టిలో ఉంచుకుని మేము చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు, జమియత్ ఉలేమా, జమాతే ఇస్లామి మరియు అనేక ఇతర సంస్థల మేధావులు ఈ విషయాన్ని నిశితంగా గమనిస్తున్నారని ఆయన అన్నారు. అల్లాహ్ ప్రసన్నత కోసం స్వచ్ఛందంగా ఇచ్చిన భూములపై ??అల్లాహ్ తప్ప మరెవరికీ హక్కు లేదని ఆయన అన్నారు.ముస్లిం పర్సనల్ లా బోర్డు అందించిన మార్గదర్శకాల ప్రకారం, భవిష్యత్తులో నిరసనను కొనసాగించాలని మరియు నల్ల చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాటాన్ని కొనసాగించాలని ఆయన ఉద్దేశ్యాన్ని వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రిని కేబినెట్ మంత్రులు కలుస్తారని, అసెంబ్లీలో బిల్లుకు వ్యతిరేకంగా తీర్మానం చేయించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.డాక్టర్ అనిస్ సిద్దిఖీ మాట్లాడుతూ, ఈ బిల్లు మైనారిటీల మతపరమైన మరియు హక్కులపై ప్రత్యక్ష దాడి అని, దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని అన్నారు. ఈ బిల్లు దేశ ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచే ప్రయత్నం అని తెలిపారు.ముహమ్మద్ మిన్హాజ్ ఖయూమీ సమావేశానికి మోడరేట్ చేశారు. ముహమ్మద్ అబూ బకర్ న్యాయవాది, మౌలానా అబ్దుల్ సత్తార్ ఖాస్మీ, మౌలానా ఖ్వాజా జాఫర్ అల్-అబిదీన్, సయ్యద్ దస్తగీర్, ముహమ్మద్ అయూబ్, మీర్జా అజీజ్ బేగ్, %హీూ% సుభాన్, %హీూ% తన్వీర్, ముదస్సర్ అహ్మద్ ఖయూమీ న్యాయవాది, అబ్దుల్ కహర్, ముహమ్మద్ సమాయిర్, అబ్దుల్ ఝూఫ్యుద్దీన్, మౌలానా షర్ఫుద్దీన్ మరియు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే



తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 9

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని, కోలన్ పల్లి గ్రామం,%ూూజూ% వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని అన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండెలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడిక్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందు బాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల లో త్రి ఫేస్ కరెంట్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు. మాయిశ్చరైజ్ శాతాన్ని 17 కు తగ్గ కుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం వేరు వేరుగా రెండు బ్యానర్స్ ఏర్పాటు చేసి సన్న రకం ధాన్యానికి గ్రీన్ స్టెన్సిల్,దొడ్డు రకం దాన్యం కు ఎరుపు రంగు స్టెన్సిల్ ముద్రవేసి వేరు వేరుగా ట్రన్స్పోర్ట్ చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమానికి డిసిఓ నీరజ, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి,డిసిఎస్ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత ఎంపీడీవో సొసైటీ చైర్మెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కాంపెల్లి పలు తాండల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం



**తొలి సమయం, కురవి ఏప్రిల్ 9 :**

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఉమ్మడి కాంపల్లి గ్రామపంచాయతీలో గ్రామంలోని సక్రాం నాయక్ తండా, తునికి చెట్టు తండా, పలుకుబోడు తండా, బిలియా నాయక్ తండ, కాంపల్లి గ్రామం లో ప్రతిజ్ఞ చేసి మరియు సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మరియు మూడు మండలాల ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లాం సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వంను బీజేపీ హరిస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.అదేవిధంగా మన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని తెలియజేసారు.ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ గంద్రసత్యం సీరోల్ మండల నాయకులు యూత్ నాయకులు జేరిపోతుల మహేష్ గౌడ్ ఆంగో సురేష్ రాందాసు మహేందర్ రెడ్డి వీరన్న అశోక్ బాలాజీ నాయక్ వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు మరియు గ్రామ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తిరుమలా పురంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్




**తొలి సమయం, కురవి ఏప్రిల్ 9 :**

ఏఐసీసీ మరియు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ సలహా సూచనలు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్కార్యక్రమాన్నితిరుమలాపురం గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ మహబూబాబాద్ జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు గొల్లపెల్లి రజినీకాంత్ కురవి మండల ఉపాధ్యక్షులు బాలాగాని శ్రీను గారు, కురవి మండలం పార్టీ ప్రాధాన కార్యదర్శి ఆవిర రామ్మోహన్ రావు , డోర్నకల్ నియోజకవర్గ యూవజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్ని సురేష్ కురవి మండల ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ , దయ్యల శ్రీధర్ గారు గ్రామ పార్టీ అధ్యక్షులు కనకటి విరన్న , గ్రామ మండల పార్టీ సీనియర్ నాయకులు బండారి సూర్యనారాయణ గ్రామ మాజీ సర్పంచ్ కొర్ని రాంబాబు గ్రామ నాయకులు కల్లెపు శ్రీనివాస్ గారు, మాజీ వార్డ్ మెంబర్ కొత్తపెల్లి మహేష్ కల్లెపు వెంకన్న గ్రామ యూత్ నాయకులు కనకటి శ్రావణ్ గ, కొర్ని శ్రవణ్ ,లి కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కొత్తపెల్లి నారాయణ, బొంపెల్లి శ్రీను, కల్లెపు మహేష్, కల్లెపు వెంకన్న, కొత్త మహేందర్, కల్లెపు గోవర్ధన్, కొత్తపెల్లి ప్రభాకర్, కల్లెపు వెంకన్న, దేవి శ్రీనివాస్, రాజు దేవి సంపత్ కల్లెపు సునీల్, పర్శ సిద్దు, బొంపెల్లి వినయ్, కల్లెపు ఉదయ్, కల్లెపు రాజు, కొత్త విజయ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెందింటి పెద్దవ్వతో కలిసి ప్రభుత్వ సన్న బియ్యం అన్నాన్ని రుచి చూసిన ఎమ్మెల్యే, కలెక్టర్



**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 9**

రాయపర్తి మండలం: కోలన్ పల్లి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వెళ్తు ఓక పేదింటి పెద్దవ్వ ఇంటికి వెల్లిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , వరంగల్ కలెక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దవ్వ ప్రభుత్వ సన్నబియ్యంతో వండిన మధ్యాహ్నా సహా పంక్తి భోజనం చేసి, పెద్దవ్వ అన్నదాత సుఖీభవ అంటూ సీఎం ని ఆశీర్వదించారు.

## మహిళా సంఘాల సభ్యులకు విఎల్అర్ చెక్కుల పంపిణీ

### డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 9**



దంతాలపల్లి మండలం కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దంతాలపల్లి మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు విఎల్ఆర్ చెక్కులను, కళ్యాణ లక్ష్మి చెక్కుల చెక్కులను డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దంతాలపల్లి మండలంలో 750 సంఘాలకు రూ.15478444-00 చెక్కును అందజేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరుగుతుందని అన్నారు . గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు అంకం లావణ్య, ప్రభుత్వ అధికారులు డి పి యం ఫైనాన్స్ శ్రీనివాస్ తాసిల్దార్ సర్పు ఉద్యోగులు మహిళా సంఘాల సభ్యులు వివో ఏలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ శ్రేణులు

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్. 09**



ఈరోజు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు గారి పుట్టినరోజు సందర్భంగా పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని దిండిగాల రాజేందర్ గారి కార్యాలయం నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ మరియు మండల పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ,%దీ+ఖా% సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు,ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావసింగ్ నాయక్,ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి నెమలి లక్ష్మి, ఇల్లందు పట్టణ కమిటీ మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్తాల హరి కృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడుగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి,తోటకూర శ్రీకాంత్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే ఘాజి, గడ్డి శ్రీను, కొండ్రు రవికాంత్, వార రమేష్, మూలుగుండు ఉపేందర్,రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, ఎస్కే ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు

## ఎఐటియుసి కృషి ఫలితంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పనివేళలో మార్పులు చేసిన యాజమాన్యం

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్,09.** సింగరేణిలో సివిక్, సివిల్ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర ఎండల నేపథ్యంలో పనివేళలో మార్పులు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఎఐటియుసి విజ్ఞప్తి మేరకు బుధవారం నుండి మార్పులు చేశారని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారని అందుకు ఏఐటీయూసీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ -ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ తెలిపారు.బుధవారం నాడు జేకె సివిల్,24 సివిల్ పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని నాయకులు మాట్లాడుతూ వేసవి ఎండలు మండుతున్న నేపధ్యంలో పనివేళలో మార్పులు చేయడం కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు.వడదెబ్బకు గురికాకుండా పూర్తిస్థాయిలో రక్షణ చర్యలను చేపట్టాలని కోరారు.ఎఐటియుసి కృషి ఫలితంగా పనివేళ్లో యాజమాన్యం మార్పులు చేస్తే కొన్ని సంగాలు మేమే చేసామని డబ్బా కొట్టంతున్నాయని గుమ్మడి కాయ దొంగ అంటే బుజాలు తరుముకున్నట్లు వ్యవహరిస్తోంది అని దుయ్యబట్టారు కేవలం ఎఐటియుసి కృషి వల్లే పనివేళ్లో మార్పులు జరిగాయి అని వారు కార్మికులకు తెలిపారు ఈ కార్యక్రమంలో దాట్ల సుమన్, రవిశంకర్, సర్వయ్య, శ్రీనివాస్, మోహన్, శరత్, కనకతార, ఎల్లవ్వ, శేషమ్మ, ఎర్రమ్మ ,విజయ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా జరగలేదు. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శత్రువులను, అటు బాహ్య శత్రువులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణం గా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్ను, బిఆర్ఎస్ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. కేసీఆర్కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి. అప్పుడే ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడుతుంది.

# రైతులను ఆదుకోలేని బీమా పథకాలు



ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాలను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి.

# విమర్శలకూ ఓ హద్దుండాలి !

దొంగే దొంగా..దొంగా అన్నట్లుగా ఇప్పుడు బిఆర్ఎస్ తెలంగాణలో విమర్శలు చేయడంలో ముందు వరసలో నిలిచింది. పథకం ఏదైనా దానిపై విమర్శలు చేయడం మొదలు పెట్టింది. తెలంగాణను దోచుకున్న ఓ కుటుంబ సభ్యులు ఇప్పుడు అధికారం దక్కక పోవడంతో వచ్చిన ఉక్కపోతను భరించలేకపోతున్నారు. ఈ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత వచ్చిందని నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పదేళ్లపాటు ప్రజలపై స్వారీ చేసి, వారిని అణచివేసి, తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కి, పెద్దమనుషులుగా చెలామణి అయిన వారే ఇప్పుడు...అధికారలేమితో ఆయాసపడుతున్నారు. కాళేశ్వరంపై కేంద్రం ఓ కమిటీని అధ్యయనం కోసం ఏర్పాటు చేసింది. ప్రాజెక్ట్ సమర్థతపై అధ్యయనం చేయనుంది. ఇదంతా కూడా రాష్ట్ర అభ్యర్థన మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే కాళేశ్వరంపై హైకోర్టులో జ్యుడిషియల్ విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేసింది. ఇవన్నీ తెలిసి కూడా బిఆర్ఎస్ యాగీ చేస్తోంది. కానీ ప్రధాని మోడీ కూడా పరిస్థితి, నిజాలు తెలిసికూడా విమర్శలు చేయడం ఆయన పదవికి హుందాగా లేదనే చెప్పాలి. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏం చేస్తోందని అంటూ ఆదిలాబాద్ వేదికగా చేసిన విమర్శలు ప్రధాని మోడీ అవగాహనా రాహిత్యాన్ని బయటపెట్టాయి. కాళేశ్వరం అవినీతిపై విచారణ చేయాల్సి ఉండగా.. తొక్కిపెట్టేందుకు చూస్తోందని చెప్పడం ద్వారా పచ్చి అబద్దాలు వల్లించారు. బీఆర్ఎస్తో కుమ్మక్కు అవుతోందని,కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై మీరు తిన్నారంటే మీరు తిన్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాక మరోటి కాదు. ఎందుకంటే కాళేశ్వరంలో జరిగిన అవినీతే కాదు...అక్రమ, నాసిరకం కట్టడం పై కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే చర్యలకు పూనుకుంది.కానీ కేంద్రం ఈ విషయంలో కెసిఆర్ను వెనకేసుకుంటూ వచ్చింది. అవినీతీ కేసుల్లో రక్షణ ఇచ్చింది. ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్లను అవినీతి కేసుల్లో రక్షిస్తూ మోడీ మాట్లాడడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. నిజానికి బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీా లేదు. ఇది పదేపదే మోడీ ప్రస్తావించారు. మరి తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయంటే శూన్యం. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా ఏమీా జరగదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించడం ద్వారా తన హోదాను తక్కువ చేసుకున్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేసిన ప్రధాని తెలంగాణకు చేసిన మేలేంటో చెప్పివుంటే బాగుండేది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని ఆరోపించే ముందు నిజాలు తెలుసుకుంటే మంచిది. రాజకీయ విమర్శలు చేసేముందు తమ హోదాను గుర్తు పెట్టుకుంటే మంచిది. నిజానికి నీళ్లు నిధులు, నియామకాల నినాదంతో ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పాటయింది. దాదాపు దశాబ్దంపాటు ఏలిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నిలువునా మోసం చేసింది. ప్రాజెక్టుల పేరుతో అప్పనంగా దోచేసుకున్నారు. ఉమ్మడి ఎపిలో అదే నినాదాన్ని ఎన్నికల ఆయుధంగా మలుచుకొని మరికొన్ని ఆకర్షణీయమైన హామీలతో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ సమాజం నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రం నుండి, మరీ ముఖ్యంగా ఉద్యమాల నుంచి ఉద్భవించిన కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అద్భుతంగా పునర్నిర్మిస్తుందని అందరూ ఆశించారు. కానీ అప్పులు చేసి ప్రజలను వంచించారని తేలింది. అభివృద్ధి కోసమే అప్పులు చేశామని నమ్మబలికారు. కేవలం ఓ కుటుంబం కోసం తెలంగాణను తెచ్చుకున్నట్లు అయ్యింది. పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ పాలన తర్వాత నేడు వెనక్కి చూస్తే ఎంతగా మోసపో యామో తెలుసుకుని ఆశ్చర్యపడాల్సి వస్తోంది. కాళేశ్వరం పేరుతో ఎంత దగా చేశారో కళ్లకు కడుతోంది. ఈ అవినీతిని గత పదేళ్లలో పదేపదే వల్లించిన మోడీ ఏనాడూ కెసిఆర్పై లేశమాత్రం చర్యకు కూడా దిగలేదు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి అన్ని వ్యవస్థలను విధ్వంసంచేసి తెలంగాణను తిరోగమనం లోకి తీసుకెళ్ళిందని విమర్శలు చేసిన బిజెపి పెద్దలు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. ఇవేవీ చేయకుండా ఇప్పుడే అధికారం చేపట్టి, అవినీతి బూజు దులుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్తో పోల్చడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన పలు సాగునీటి ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నా...వాటిని పూర్తిచేసే బాధ్యతను పక్కనపెట్టి, రీడిజైనింగ్ పేరుతో నిర్మాణ వ్యయాన్ని పెంచి, కాళేశ్వరం లాంటి తెల్లల్ల ఏనుగులను సృష్టించిన అపర విశ్వామిత్రుడు మన కెసిఆర్. ప్రాణహిత- చేవెళ్ల ఎత్తిపోతల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరంతో దాదాపు లక్ష కోట్లు బూడిదలో పోశారు. అందిన కాడికి దోచుకున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101